జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా **జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేకరులు ఇంటర్న్ షిప్ రిపోర్టర్** మరియు **మండల రిపోర్టర్లు** కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ ఆదివారం 8 నవంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 284 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజనూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ తె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

పొదుపు పెరగాలి.. జీవితాలు వెలగాలి



పెద్దకొడప్‌గల్

దీపావళి.. కష్టాల చీకట్లను పారదోలి జీవితాల్లో సుఖసంతోషాల వెలుగులను విరబూయించే పండుగ. దివ్వెల వేడుక రోజున ఇంటిల్లిపాది ఒకేచోటికి చేరి సందడి చేస్తారు. దీపకాంతుల ధగధగలు, పిండివంటల ఘుమఘుమలు ఉండని ఇల్లు అంటూ ఉండదు. అయితే, ఎల్‌నినో వేళ వచ్చిన ఈ దీపావళి వేడుకను హంగూఆర్భాటాలు లేకుండా ?ఇపొదుపుగా జరుపుకొంటేనే జీవితాలు ఆనందమయంగా వెలుగులీనుతాయంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దామా..! మట్టి ప్రమిదలు మేలు..: దీపావళి పండుగ రోజున మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతోనే ఇళ్లు, భవనాలను అలంకరించడానికి ప్రాధాన్యమిస్తారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిపడినంతగా కురియలేదు. ఇది విద్యుదుత్పత్తిపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో విద్యుత్తును పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. దీపావళి వేళ ఎక్కువ మంది ఇళ్లు, భవనాలకు సీరియల్ బల్బు సెట్లను అమర్చుతారు. వీటికి ఎక్కువ విద్యుత్తు అవసరం. దీనికి ప్రత్యామ్నాయంగా మట్టిప్రమిదలను వెలిగించడం ఉత్తమం.

గ్రామాల్లో కోతుల బెడద.. అడవులు తగ్గడమే కారణమా?

మనుషుల తప్పిదాలే వన్యప్రాణులకు శాపం..

ఆలోచించాల్సిన సమయం ఆసన్నం



కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 07 : గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి ప్రవేశిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు న్నాయి. ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, పండ్లు, కూరగాయల తోటలను ధ్వంసం చేయడం, రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.అయితే కోతులు అడవులను వదిలి గ్రామాల బాట పట్టడానికి ప్రధాన కారణం ఏమిటి? ఒకసారి ఆలోచిస్తే సమాధానం మనుషుల దగ్గరే కనిపిస్తుంది. అభివృద్ధి పేరుతో అడవులను నరికివేయడం, చెట్లను తొలగించడం

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

ఆరుతడి పంటల సాగుతో నీటి పొదుపు సాధ్యం

ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా చిన్నమల్లారెడ్డిలో కార్యక్రమం



కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

కాలభైరవ స్వామి ఉత్సవాల సమీక్ష టెండర్ ప్రక్రియ

ఇరు గ్రామాల ప్రజలతో సమావేశం

విజయవంతంగా టెండర్ ప్రక్రియ పూర్తి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇస్సన్నపల్లి-రామారెడ్డి దేవస్థానంలో కిరాణం, పూసవేర్లు, పూజా సామాగ్రి, బుక్ స్టాల్, దుకాణమునకు బహిరంగ వేళము దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ సుమన్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా హెచ్చుపాటగా ఆకుల శ్రీనివాస్ గౌడ్ గ్రామం రామారెడ్డి వాస్తవ్యులు రూపాయలు 6,15,000/- ఆరు లక్షల 15 వేల రూపాయలకు ఒక సంవత్సరమునకు గాను వేలంలో దక్కించుకున్నారు.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

జిల్లాలో పూర్తయిన 3,768 ఇందిరమ్మ గృహాలు

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ గృహాలలో పండుగ సంబరాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించనున్న ప్రజాప్రతినిధులు, అధికారులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నవంబర్ 8వ తేదీ ఆదివారం 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు జరుపుకుంటున్న తొలి దీపావళి పండుగను మరింత ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి లబ్ధిదారుని ఇంట్లో పండుగ వాతావరణం నెలకొనేలా అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకు 16,163 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తి గుడిసెలు లేని కామారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాకు ఇప్పటివరకు 16,163 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, వీటిలో 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు.

గ్రామాల్లో కోతుల బెడద.. అడవులు తగ్గడమే కారణమా?

మనుషుల తప్పిదాలే వన్యప్రాణులకు శాపం..

ఆలోచించాల్సిన సమయం ఆసన్నం

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 07 : గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి ప్రవేశిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, పండ్లు, కూరగాయల తోటలను ధ్వంసం చేయడం, రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.అయితే కోతులు అడవులను వదిలి గ్రామాల బాట పట్టడానికి ప్రధాన కారణం ఏమిటి? ఒకసారి ఆలోచిస్తే సమాధానం మనుషుల దగ్గరే కనిపిస్తుంది. అభివృద్ధి పేరుతో అడవులను నరికివేయడం, చెట్లను తొలగించడం, అటవీ ప్రాంతాలను క్రమంగా తగ్గించడం వల్ల వన్యప్రాణుల సహజ ఆవాసాలు కనుమరుగవుతున్నాయి. అడవుల్లో ఆహారం, నీరు, ఆశ్రయం లభించకపోవడంతో కోతులు జనావాసాల వైపు వస్తున్నాయి. ఒకప్పుడు అడవుల్లో స్వేచ్ఛగా జీవించిన కోతులు



నేడు గ్రామాల్లో ఆహారం కోసం వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. మనుషులు తమ అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేస్తూ, ఇప్పుడు వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని వాటిని నిందించడం ఎంతవరకు సమంజసం?

తప్పు కోతులదా.. మనుషులదా?

ప్రకృతిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. అడవులు వాటి నివాసాలు. వాటి ఆవాసాలను మనమే క్రమంగా తగ్గిస్తూ, వాటి మనుగడకు ఆటంకం కలిగిస్తున్నాం. అందుకే కోతుల సమస్యను కేవలం వన్యప్రాణుల ఇబ్బందిగా కాకుండా



పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న సంకేతంగా గుర్తించాలి. ఇప్పటికైనా అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి, చెట్ల నరికివేతను అరికట్టాలి. కోతులకు ఆహారం వేయకుండా, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. అటవీ శాఖ అధికారులు కూడా కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి. అడవులను కాపాడితేనే వన్యప్రాణులు అడవుల్లో ఉంటాయి. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. కోతుల బెడదకు పరిష్కారం వాటిని నిందించడం కాదు.. వాటి ఆవాసాలను కాపాడటం!

క్యాసం పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు మార్కింగ్

లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం..

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న నూతన పాలకవర్గం

కామారెడ్డి రూరల్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ముగ్గు మార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల స్థలాలను పరిశీలించి, నిర్మాణాలకు అనుగుణంగా ముగ్గు మార్కింగ్ వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ పాల్గొని ఇళ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణాలను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా గ్రామ



పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ



పథకాల అమలులో పారదర్శకతకు కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమవుతుండటంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా బాన్సువాడ దినేష్ రెడ్డి

ప్రధాన కార్యదర్శిగా ఏనుగు సతీష్ రెడ్డి

జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం

కామారెడ్డి, రూరల్ నవంబర్ 7 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం బొంపల్లి శివారులోని జీపీ గార్డెన్స్‌లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా బాన్సువాడ దినేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏనుగు సతీష్ రెడ్డి, కోశాధికారిగా బ్యాగరి లింగం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం. నరేష్ రెడ్డి, జె. మోహన్ రెడ్డి, కె. రాజవర్ధన్, రాజేందర్ రెడ్డి, స్వామి గౌడ్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా పి. సంజీవులు, ఎన్. రాజు, జి. మహేష్, జి. దయాకర్ రెడ్డిలను ఎంపిక చేశారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కే. మహేష్, ఓ. నిఖిల్, డి. మహేష్, బి. శిరీష, కే. నాగరాజు, కే. వైష్ణవి, కే. ప్రశాంత్, మౌనిక, ప్రసాద్, బి. మహేష్, రితీష్ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధి విజయ్ బాబు, కామారెడ్డి జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, నిజామాబాద్ ఒలింపిక్ అసోసియేషన్ పరిశీలకులు జి.వి. భూమారెడ్డి వ్యవహరించగా, ఎన్నికల అధికారిగా అడ్వకేట్ లోకాలాల్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని సంకల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లోని బాలబాలికల్లో క్రీడలపై ఆసక్తి పెంపొందించడం, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం, ప్రతిభావంతులైన



క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయి పోటీలకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆశాభావం వ్యక్తమైంది. నూతన కార్యవర్గానికి పలువురు క్రీడాభిమానులు, క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ పీకే నియామకం

నియామక పత్రం అందజేసిన

మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

ఎల్లారెడ్డి, నవంబర్ 07(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శిగా అన్నాసాగర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు నరేష్ పీకే నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ నాయకులు తెలిపారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి నరేష్ పీకే చేస్తున్న కృషిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నరేష్ పీకే మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మండల



అధ్యక్షుడు కురుమ సాయిబాబాకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అహర్నిశలు కష్టపడుతూ నిర్వర్తిస్తానని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అట్కరి చంద్రయ్య, ఎరుకల దశరథం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్ల సాయిబాబా, యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్, సీనియర్ నాయకులు దుంపల శంకర్, శివానందం, యువ నాయకులు శ్రీనివాస్, కుచులకంటి శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన నిజామాబాద్ జట్టులో ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించిన సత్యశోధక్ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి.



హర్షం వ్యక్తం చేసిన సత్యశోధక పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ :నర్సయ్య

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోకి చెందిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నవంబర్ 04 నుంచి 06 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి జట్టు విజయంలో భాగస్వామిగా స్వర్ణపతకం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిచేటి చందన రవీందర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేత జట్టులో భాగస్వామిగా నిలిచిన స్నితికా రెడ్డిని పలువురు క్రీడాభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డిని శనివారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని స్నితికా రెడ్డిని అభినందించారు.

బాధిత కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఫౌండేషన్



లింగాయిపల్లిలో చెరువులో మునిగి తల్లీకూతుళ్ల మృతి..

కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కామారెడ్డి రూరల్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి)కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాదకర ప్రమాదంలో సోమిశెట్టి మల్లేశం భార్య సోమిశెట్టి రజిత (40), ఆమె తండ్రి శంకరి పెద్ద నర్సయ్య (60) ప్రమాదవశాత్తు కోటాల్‌పల్లి చెరువులో నీట మునిగి మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎస్ ఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించింది. మృతి చెందిన రజిత భర్త సోమిశెట్టి మల్లేశంను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పిస్తూ తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, మాజీ సర్పంచ్ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ సోమిశెట్టి రవి, తుజల్పూర్ మాజీ సర్పంచ్ చెల్లాపురం వెంకట్ గౌడ్, క్యాసంపల్లి తండా సర్పంచ్ భూక్యా శ్రీనునాయక్, హెచ్. శ్రీనివాస్ రెడ్డి (ఐస్‌క్రీం), ఏ. లక్ష్మణ్ గౌడ్, జి. భాస్కర్ రెడ్డి, పి. రాజ్‌గోపాల్ రెడ్డి, సోమిశెట్టి సాయిలు, సోమిశెట్టి దేవేందర్, వార్డు సభ్యుడు స్వామి, తోట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు, సహకరించిన పెద్దలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ఈ సహాయ కార్యక్రమం చాటిచెప్పింది.

ఎండిపోయిన వరి పొలాల పరిశీలన

ఏఈఓ శిల్ప

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) అన్నారం గ్రామంలో ఎల్లినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడంతో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారిని శిల్ప క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి, రైతుల నుంచి వివరాలు సేకరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దయానంద్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు

జిల్లాలో పూర్తయిన 3,768 ఇందిరమ్మ గృహాలు

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ గృహాలలో పండుగ సంబరాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించనున్న ప్రజాప్రతినిధులు, అధికారులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నవంబర్ 8వ తేదీ ఆదివారం 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు జరుపుకుంటున్న తొలి దీపావళి పండుగను మరింత ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి లబ్ధిదారుని ఇంట్లో పండుగ వాతావరణం నెలకొనేలా అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకు 16,163 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తి గుడిసెలు లేని కామారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాకు ఇప్పటివరకు 16,163 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, వీటిలో 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. పూర్తయిన ప్రతి ఇంటిలో ఆదివారం దీపావళి వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.





వేడుకల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' లోగోలను ఏర్పాటు చేయడంతో పాటు లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు తమ ఇళ్ల ముందు ప్రమిదలతో దీపాలు వెలిగించి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని సూచించారు. వేడుకలకు సంబంధించిన ఫొటోలు, ఆనందకర క్షణాలను ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ అనువర్తనంలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ముందు, నిర్మాణం పూర్తయిన తర్వాత తీసిన చిత్రాలతో కూడిన ప్రదర్శన పలకలను ఏర్పాటు చేయాలని తెలిపారు.లబ్ధిదారుల ఇళ్లను సందర్శించనున్న ప్రజాప్రతినిధులు, అధికారులు గృహ నిర్మాణ శాఖ, మండల పరిషత్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వేడుకల్లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సొంత ఇల్లు సమకూరడంతో వారి జీవితాల్లో వచ్చిన మార్పులు, గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రస్తుత అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ వెలుగులు, ఆనందాన్ని నింపాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన పేద కుటుంబాల ఇళ్లలో ఈ నెల 8వ తేదీన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా అధికారులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు కామారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహాల ముందు దీపాలు వెలిగించి దీపావళి సంబరాలు జరుపుకోవాలి. ఈ సందర్భంగా తమ ఇందిరమ్మ ఇంటి ముందు కుటుంబ సభ్యులందరితో కలిసి దీపం వెలిగించి, ఆ ఆనంద క్షణాన్ని ఫొటో రూపంలో భద్రపరచుకోవాలి. అనంతరం ఆ ఫొటోను ఇందిరమ్మ ఇండ్లు మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. అలాగే సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ పేజీలను ట్యాగ్ చేయాలి. ఇందిరమ్మఇండ్లు, మాఇందిరమ్మఇంట్లోదీపావళి అనే హ్యాష్‌ట్యాగ్‌లను జత చేయాలి. ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి సంబంధించిన గుర్తుతో పాటు లబ్ధిదారుల వివరాలను ఏర్పాటు చేయనున్నారు. గ్రామాలు, వార్డుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో కలిసి వేడుకల్లో పాల్గొంటారు. అదేవిధంగా గ్రామపంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పూర్వపు, ప్రస్తుత చిత్రాలతో ప్రత్యేక చిత్రపటాలు, ప్రచార ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గూడు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని, తమ సొంతింటిలో తొలి దీపావళిని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ఈ పండుగ లబ్ధిదారులది.ఈ ఇల్లు వారి సొంతం ఈ ఆనందం అందరిది. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ నవంబర్ 8న నిర్వహించే 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

ఏఎస్‌డీడీ జాబితాలోని ఓటర్లకు మరో అవకాశం

నవంబర్ 21వ తేదీలోగా గణన పత్రాలు సమర్పించాలి

అడిషనల్ కలెక్టర్ విక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఏఎస్‌డీడీ జాబితాలో గుర్తించబడిన ఓటర్లకు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు అడిషనల్ కలెక్టర్,విక్టర్ తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరైనవారు, నివాసం మారినవారు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదైనవారు, డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించబడిన వారి పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటు చేసుకోలేదని తెలిపారు.సంబంధిత ఓటర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు. తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు సంబంధిత బూత్ స్థాయి అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు లేదా ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించి అవసరమైన గణన పత్రాలను సమర్పించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ఓటర్లు 2026 నవంబర్ 21వ తేదీలోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు గణన పత్రాలు సమర్పించాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

క్యాసంపల్లి తండాలో చిన్నారులకు అన్నప్రాసన



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తు, బరువు కొలతలు

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ భూక్యా శ్రీనివాస్

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) చిన్నారుల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు పునాది అని చాటిచెప్పేలా కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల జీవితంలో తొలి ఆహార స్వీకరణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ తల్లిదండ్రుల్లో ఆనందం నింపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఎత్తు, బరువు కొలతలు చేపట్టి వారి ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం, సరైన పోషణతో ఆరోగ్యంగా పెరిగేలా చూడడం, అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. గ్రామస్థాయిలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్ సుకన్య, గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాణి, ఆశా వర్కర్ జ్యోతి, ఆయమ్మ రాధ, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తిమ్మక్ పల్లిలో భూ సర్వే నిర్వహణ



గ్రామ భూ సమస్యల పరిష్కారానికి సర్వే కీలకం

క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహసీల్దార్ హేమ బిందు

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో భూ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని భూములకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా కామారెడ్డి తహసీల్దార్ హేమ బిందు స్వయంగా సర్వే కార్యక్రమంలో పాల్గొని భూముల వివరాలను పరిశీలించారు.గ్రామంలో భూములకు సంబంధించిన వివరాలు, సరిహద్దులు, ఇతర భూ సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సర్వే నిర్వహించారు. భూముల వివరాలపై స్పష్టత ఉండటం ద్వారా భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు భూ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి సంగీత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ గద్దె నిర్మాణానికి రూ.50 వేల విరాళం



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 7 లింగంపేట: మండలంలోని శెల్లిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఛత్రపతి శివాజీ విగ్రహ గద్దె నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన వెంకన్న రూ.50,000 విరాళంగా అందజేశారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వెంకన్నను గ్రామస్థులు అభినందించారు. గ్రామంలో ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయం చేయడంఅభినందనీయమని కొనియాడారు.వెంకన్నతో పాటు వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 7 లింగంపేట మండలంలోని శెట్పల్లి,సంగారెడ్డి గ్రామంలో నిర్వహించిన'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, పెసర, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే VBG RAM G పథకం ద్వారా ఎకరం పనికి రూ.14,000 ప్రోత్సాహకం అందనున్నట్లు వివరించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ప్రవీణ్ కుమార్ ఎంపీవో, మలహరి,సర్పంచ్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గర్గుల్, తిమ్మక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు దీపావళి వెలుగులు

గ్రామాల్లో పర్యటించనున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి రూరల్ నవంబర్ 7(ప్రజాజ్యోతి) దీపావళి పండుగను పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల దీపావళి వెలుగులు" కార్యక్రమంలో భాగంగా నేడు కామారెడ్డి మండలంలోని గర్గుల్, తిమ్మక్‌పల్లి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామాల్లో పర్యటించనున్నారు.ఈ పర్యటనకు సంబంధించి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ కార్యక్రమం మరింత ప్రాధాన్యతను తీసుకురానుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పర్యటన నేపథ్యంలో గర్గుల్, తిమ్మక్‌పల్లి గ్రామాల్లో రాజకీయ, ప్రజా వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

దుకాణాలు వాణిజ్య సంస్థల్లో కనీస వేతనాలు తప్పనిసరిగా అమలు చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి)కార్మికుల లైసెన్సుల నమోదు, సకాలంలో నవీకరణ చేపట్టాలి: సహాయ కార్మిక కమిషనర్ డాక్టర్ ఎం. శశి కుమార్ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా సహాయ కార్మిక కమిషనర్ డాక్టర్ ఎం. శశి కుమార్ సూచించారు. గురువారం (05-11-2026) సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో దుకాణాలు, వాణిజ్య సంస్థల యజమానులకు కనీస వేతనాల చట్టం అమలు, కార్మిక లైసెన్సుల నమోదు, నవీకరణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. శశి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దుకాణం, వాణిజ్య సంస్థ యజమాని తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను తప్పనిసరిగా చెల్లించాలని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించే దిశగా చట్ట నిబంధనలను ప్రతి యజమాని విధిగా పాటించాలని సూచించారు. తెలంగాణ దుకాణాలు, సంస్థల చట్టం ప్రకారం ప్రతి యజమాని తమ సంస్థల నమోదు ప్రక్రియను పూర్తి చేసి, సంబంధిత లైసెన్సులను సకాలంలో పొందాలని, గడువు ప్రకారం వాటిని నవీకరించుకోవాలని తెలిపారు.అలాగే కార్మికులకు నిర్దేశిత పని గంటలు,వారాంతపు సెలవులు, ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం,హక్కుల పరిరక్షణకు ప్రతి యజమాని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహాయ కార్మిక కమిషనర్ సూచించారు.

ఎల్నినో ప్రభావం ఎండిపోయిన వరి పొలాల పరిశీలన

ఏఈఓ బబిత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) జగదాంబ తాండా గ్రామంలో ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడంతో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారినీ బబిత క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి, రైతుల నుంచి వివరాలు సేకరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

అసురుడు కాదు..నరలోక సురుడు..!

నవంబర్ 8 నరక చతుర్దశి రోజు

నరకుని వర్ధంతి

గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) పండుగలు, జాతరలు భారతీయ సంస్కృతీ సంప్రదా యాలకు నిలువుటద్దం. సుఖసంతోషాలిచ్చే పండుగలు ఏ పద్ధతిలో ఉన్నా సమాజ పరిణామ సందర్భాలు, వాస్తవిక చరిత్ర, సంస్కృతుల నేపథ్యం కొంతైనా తెలుసుకోవడం అవసరం. పండుగల వెనుక దాగున్న చారిత్రక నేపథ్యాన్ని అనివార్యంగా ఆదివాసీ సమాజం ద్వారా తెలుసుకోవా ల్సిందే! నరకాసుర వధ ఆనందాన్ని పంచుకోవడానికి దీపావళి పండుగను జరుపుకోవడం తరతరాలుగా వస్తున్న అనవాయితీ.

ఆదివాసీలు రాక్షసులు ఎలా అయ్యారు..?

దీపావళి నాడు లక్ష్మీదేవి పూజ చేయడం, నోములు కూడా అందులో భాగమే. అయితే ఈ పూజలన్నీ సంపన్న్ను లకే పరిమితం, సంపన్నుల సంబురాల్లో ఇవి అంతర్భాగం. పౌరాణికం ప్రకారం నరకాసురుని చంపిన తరువాత అతడి సంపదనంతా మదురైకు తరలించారు. అతడి స్త్రీలు– వేలమంది రాజకన్యలు, అనుచరగణం భోగకాంతల య్యారు. అనగా బానిసలుగా మిగిలి పోయారు. సరకుడు దేవగణాలకు బలమైన ప్రత్యర్థి. అతడి మరణంతో సంపద వశపడటంతో లాభం వచ్చింది. సంపదను దోచుకోవడం, స్త్రీలను బానిసలుగా మార్చుకోవడంతో వాళ్ళు లబ్దిదారుల య్యారు. కనుక అగ్రవర్ణాలు లక్ష్మీ పూజ చేసుకుంటున్నారు. ద్రావిడుల దృష్టిలో ఆదివాసులను రాక్షసులుగా చూడటం, తమను తాము దైవాంశ భూతులుగా చిత్రీకరించుకోవడం, ప్రత్యర్థి వర్గాలనూ రాక్షసులుగా పరిగణించడం వంటివి ఇలాంటి నేపథ్యం నుంచే తెలుస్తాయి.

నరకుడిపై రాజ్యం అభియోగాల పుట్ట..!

అనేక పారిశ్రామిక బహుళజాతి సంస్థలకు తమ భూములు లాక్కుపోతుంటే బడుగు, బలహీనవర్గాలు, ఆది వాసులు అడ్డుపడి పోరాటం చేసి పోలీసు కాల్పుల్లో మర ణించడం లాంటి నేటి వ్యవస్థకు ఇది మూల రూపం. ఇలాంటి పరిణామాలే ఖచ్చితంగా అన్నాడూ జరిగాయి! ఈ మొత్తం సందర్భంలోనే వరాహమూర్తికీ, భూమికీ పుట్టిన బాలుడు నరకుడు. నరకుడు అంటే భూమి పుత్రుడు. భూమి. జీవ విస్తరణకూ, పంటలకూ ఆధారం. అడవి పందులు: పంటలను నాశనం చేయడం ఉంది. ఈ సందర్భాల్లో ఈ పురాణ కథను ఎలా అన్వయించుకోవాలో భూమి హక్కు దారులను చంపి వారి సంపదను పశ పరుచుకునే పాలకవ ర్గమే ఇక్కడ కనబడుతుంది. ఈ ఘర్షణలోనే నరకుడు. పెరిగాడు. ఇటువంటి దేవగణానికి (నాటి రాజరికానికి) వ్యతిరేకంగా తయారయ్యాడు. ఆత్మవిశ్వాసంతో వారిని ప్రతి ఘటించాడు. నరకుడిని చంపడానికి ఆనాటి రాజ్యం కొన్ని అభియోగాలు మోపింది.

రాక్షస పదానికి అర్థం ఇదీ...!

నరకుడిని అసురునిగా (నరకాసురునిగా) ప్రస్తావించారు. అసుర పదానికి మొదట ప్రభువు అనే అర్థం వాడివారు. అసురులు అంటే ఆదిను తెగలుగా భావిస్తు న్నారు. వేదకాలంలో ఆ పదం రాక్షస వర్గాన్ని సూచించే దిగా మారింది. తమ సంపదను రక్షించుకునే వారు రాక్షసు లుగా రూపాంతరం చెందబడింది. ఈ క్రమంలో నరకుడు నరకాసురుడు అయ్యాడు. భూమి పుత్రులు అంటే మూలవా సులు నేటి ఆదివాసులు.. పాలక వర్గానికి శత్రువులుగా కనబడటం పురాణాల నాటి వ్యాప్తిలో ఉన్నదని దీనిని బట్టి అర్థం చేసుకోవాలి. ప్రజల వైపు నుంచి, ఆదివాసుల వైపు నుంచి చూస్తే.. నరకుడు చేసింది పాపం కాదనీ, తమ ఆదిమ జాతుల సంక్షేమం కోసం, అస్తిత్వం కోసం చేసిన పోరాటమని సులభంగా నేటి సమాజానికి అర్థం అవుతుంది. కానీ అంగీకరిస్తారా!

ఆదివాసులపై నేటికీ ఆధిపత్యం...!

భారతీయ పురాణాలు, ఇతిహాసాలు స్పష్టంగా విశ్లేషణ చేస్తే – క్రీ.పూ. ఆదిమ జాతులు, ఆదివాసీలు స్వేచ్ఛగా రాజ్యాధినేతలుగా పరిపాలిస్తున్న కాలంలో వలసవాదు లుగా వచ్చి ఆదివాసీ రాజ్యాలను కకావికలం చేసి, ఆదిమ జాతులనూ సంహరించి, రాజ్యాలనూ, సంపదను కైవసం చేసుకున్నారు. నేటి హైందవ సంస్కృతిని ఐలవంతంగా రుద్దారు. ఆనాటి ఆదివాసీ పోరాటయోధుడు నరకాసురుణ్ణి చంపి దీపావళి చేసుకుంటున్నారు. ఈ విధంగా నాడు– నేడు ఆదిమ తెగలపై ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది.

సరకుడు జైనమతస్తుడా..?

నరకుడు జైన మతస్తుడు. 22వ తీర్థంకరుడైన నేమినా థుదే నరకుడని, అతడు చాలా అందగాడని జైనమత గ్రంథాలు





వర్ణాన్ని వివరిస్తున్నాయి. జయసేనుడు రచించిన హరి వంశంలో కూడా ఇదే విషయం చెప్పబడింది. ఒక చక్రవర్తి జైనుడుగా ఉండడం అన్ని కులాలను సమానంగా చూడడం వైధికార్యులకు నచ్చే విషయం కాదు. అందుకు నరకునిపై యుద్ధానికి పక్కా ప్రణాళిక వేశారు. మొదట సత్యభామను ఇందుకోసం ఎంచుకుని ఆమెని రెచ్చగొట్టి స్తోత్రాలు పఠించి పొగిడి మొత్తానికి ఒప్పించారు. నువ్వు సాక్షాత్తు లక్ష్మీదేవివని, భూదేవివని, శ్రీ మహావిష్ణువు భార్యనని రకర కాలుగా ఆమెతో నటింపజేశారు. కాగల కార్యం తీర్చేది సత్యభామ వంతైంది. అలకపాన్పు, శృంగార మందిరం శ్రీకృష్ణుణ్ణి ఇందుకు అంగీకరింపజేశాయి. ప్రశాంతంగా ఉన్న నరకుని రాజ్యాలపై కయ్యానికి కాలు దువ్వాడు. ఈ యదువంశ పుంగవుడు చివరికి నరకుని రాజదానిపై దండెత్తి పురప్రాకారాలను బద్దలు కొట్టించాడు.నరకుడి స్మరణ వారికి అవసరం

రామాయణం, భాగవతం కాలాల్లో విద్య అగ్రవర్ణాల చేతుల్లో ఉండటం మూలానా వారు రాసిందే చరిత్ర, వారు చెప్పిందే రామాయణ భాగవతం అయ్యాయి. ఆనాడు ఆది వాసుల చరిత్ర, సంస్కృతి. పోరాటపటిమ, యోధుల వీరత్వం గురించి ఎవరూ రాయలేదు. కానీ సమాజ పరిణామ క్రమంలో ఆదివాసుల చరిత్ర అంతరించి పోతున్నది. ఈ నేపథ్యంలో ఆదివాసీల పోరాటయోధుడు నరకుడిని స్మరించుకోవడం ఆదివాసీ సమాజానికే కాదు బహుజనులకూ అనివార్యం.

చిన్నమల్లారెడ్డిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

నిమ్మల బాలరాజు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ముందుకు సాగుతోంది. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుండటంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు నిమ్మల బాలరాజు ఇంటి నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ కమ్మరి లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగౌని లక్ష్మి రాజ గౌడ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు.

నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలి

ఇంటి నిర్మాణం ప్రారంభించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, నిర్మాణ ప్రమాణాలపై లబ్ధిదారుడికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణంలో పునాదులు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని, గోడలు, బీమ్‌లు, స్లాబ్ నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగిస్తూ, సాంకేతిక నిపుణుల సూచనలు పాటించాలని తెలిపారు. నిర్ణీత సమయంలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని కుటుంబంతో కలిసి సొంతింటిలో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ పథకం సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం జీవితకాల స్వప్నమని, ఆ కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తయి మరిన్ని పేద కుటుంబాలకు సొంతింటి భాగ్యం కలగాలని ఆకాంక్షించారు.



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు:

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ కమ్మరి లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగౌని లక్ష్మి రాజ గౌడ్, గ్రామ పంచాయతీ సభ్యులు అన్మల రామ్ కుమార్, ధర్మగౌని భార్గవి ప్రశాంత్, బొల్లిగద్ద కృష్ణ, గుండ్లపల్లి రజిత మోహన్ స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గట్టగోని రామ గౌడ్, కృష్ణాజీగారి ఆనంద్ రావు, కమ్మరి సిద్ధ రాములు, బత్తుల కిషన్, అన్మల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వివేకవర్ధిని స్కూల్‌లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) కామారెడ్డి మండల కేంద్రంలో గల వివేకవర్ధిని స్కూల్‌లో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. విద్యార్థుల చేత వివిధ రకాల అందమైన దీపాలను తయారు చేయించారు. చిన్నారులు తమ సృజనాత్మకతతో దీపాలను తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యతను, చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని వివరించారు. విద్యార్థులు పాటలు, ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, హెచ్ఎం,వేద ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాన్సువాడలో ఏనుగు రవీందర్ రెడ్డి విస్తృత పర్యటన

కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశాలు..

పలు కుటుంబాల శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

బాన్సువాడ, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి శనివారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటిస్తూ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో ఆత్మీయంగా గడిపారు.మొదట ఇబ్రహీంపేట్ గ్రామంలో రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అనంతరం నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్‌పల్లిలో విలేజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగ్రామ్ నాయక్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తదుపరి నస్రుల్లాబాద్‌లో తన సొంత ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం బాన్సువాడలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన టీ కొట్టును సందర్శించి కార్యకర్తలతో సరదాగా ముచ్చటించారు. టీ కొట్టు యజమాని రవీందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు బోర్లం క్యాంపులోని తన సమీప బంధువు పెద్ద పట్లోళ్ల విట్టల్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. కొద్దిసేపు వారితో ఆత్మీయంగా గడిపిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరారు.ఈ పర్యటనలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఏనుగు రవీందర్ రెడ్డి కుటుంబ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు, మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.





క్యాసంపల్లి తండాలో చిన్నారులకు అన్నప్రాసన



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తు, బరువు కొలతలు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ భూక్యా శ్రీనివాస్

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) చిన్నారుల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు పునాది అని చాటిచెప్పేలా కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల జీవితంలో తొలి ఆహార స్వీకరణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ తల్లిదండ్రుల్లో ఆనందం నింపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఎత్తు, బరువు కొలతలు చేపట్టి వారి ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం, సరైన పోషణతో ఆరోగ్యంగా పెరిగేలా చూడడం, అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. గ్రామస్థాయిలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్ సుకన్య, గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాణి, ఆశా వర్కర్ జ్యోతి, ఆయమ్మ రాధ, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నీటిపారుదల శాఖ మంత్రిని కలిసిన తెలంగాణ జన సమితి ప్రతినిధులు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 7 ఎల్లారెడ్డినియోజకవర్గంలోని చెరువుల ఆనకట్టల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనివినతి హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో తెలంగాణ జన సమితి ప్రతినిధులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని కన్నాపూర్, పోల్కంపేట్, లింగంపల్లి గ్రామాల చెరువుల ఆనకట్టల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేసినిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ తెలిపారు.

శివాజీ విగ్రహ గద్దె నిర్మాణానికి రూ.50 వేల విరాళం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 7 లింగంపేట: మండలంలోని శెల్లిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఛత్రపతి శివాజీ విగ్రహ గద్దె నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన వెంకన్న రూ.50,000 విరాళంగా అందజేశారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వెంకన్నను గ్రామస్థులు అభినందించారు. గ్రామంలో ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయం చేయడంఅభి నందనీయమని కొనియాడారు.వెంకన్నతో పాటు వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.
లు పాల్గొన్నారు.

ఆర్.కె. పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



ప్రజా జ్యోతి లింగంపేట్ నవంబర్ 7 లింగంపేట్ మండల కేంద్రంలో గల ఆర్.కె. పబ్లిక్ స్కూల్‌లో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. విద్యార్థుల చేత వివిధ రకాల అందమైన దీపాలను తయారు చేయించారు. చిన్నారులు తమ సృజనాత్మకతతో దీపాలను తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యతను, చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని వివరించారు. విద్యార్థులు పాటలు, ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, హెచ్ఎం మమత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఉత్సవాల సమీక్ష టెండర్ ప్రక్రియ

ఇరు గ్రామాల ప్రజలతో సమావేశం

విజయవంతంగా టెండర్ ప్రక్రియ పూర్తి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇస్సన్నపల్లి- రామారెడ్డి దేవస్థానంలో కిరాణం, పూసవేర్లు, పూజా సామాగ్రి, బుక్ స్టాల్, దుకాణమునకు బహిరంగ వేళము దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ సుమన్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా హెచ్చుపాటగా ఆకుల శ్రీనివాస్ గౌడ్ గ్రామం రామారెడ్డి వాస్తవ్యులు రూపాయలు 6,15,000/- ఆరు లక్షల 15 వేల రూపాయలకు ఒక సంవత్సరమునకు గాను వేలంలో దక్కించుకున్నారు. మరియు తదుపరి ఇరు గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గ్రామ పెద్దలు ఇరు గ్రామ భక్తులు దేవస్థానం యొక్క 2026 స్వామివారి బ్రహ్మోత్సవాల గురించి చర్చించి తగు సూచనలతో తీర్మాణంలు చేయడం జరిగింది.ఈ యొక్క





కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ , ఈసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య,రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ మెంబర్ లు, ఇరు గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు, భక్తులు ఆలయ సిబ్బంది నాగరాజ్, భరత్, శాంతారావు పాల్గొన్నారు. ఇరు గ్రామాల సహాయ సలహాలతో ఈ యొక్క బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సమావేశం నిర్వహించడం జరిగింది.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

ఆరుతడి పంటల సాగుతో నీటి పొదుపు సాధ్యం

ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా చిన్నమల్లారెడ్డిలో కార్యక్రమం

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు కామారెడ్డి మండలంలోని రైతువేదికలో అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, రైతులకు మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోయే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించారు. జొన్న, శనగ, మినుము, పెసర, పొద్దుతిరుగుడు, కుసుమ, కూరగాయలు, పశుగ్రాసం వంటి పంటలను సాగు చేయాలని తెలిపారు. ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో రెండు నుంచి మూడు ఎకరాల వరకు ఆరుతడి పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. పంటల సాగు కోసం పూర్తిగా బోరుబావులపైనే ఆధారపడకుండా పొలాల్లో పంట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 'ఖేత్ బచావో అభియాన్' (వ్యవసాయాన్ని రక్షించండి ఉద్యమం)లో భాగంగా భూసారాన్ని కాపాడుకోవాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని తెలిపారు. పశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పశుగ్రాస పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ కూరగాయల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందించే సబ్సిడీలు, బిందు సేద్యం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పంటలకు అవసరమైన తేమను అందించడంలో డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే నీటి కుంటల నిర్మాణం, వి.బి.జి. రామ్ జీ పథకం కింద గ్రామాల్లో చేపడుతున్న పనుల గురించి అధికారులు వివరించారు.

చిన్నమల్లారెడ్డిలో ఖేత్ బచావో అభియాన్



మండల స్థాయిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా చిన్నమల్లారెడ్డి గ్రామంలో సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజాగౌడ్, సొసైటీ డైరెక్టర్ ఆనంద్ రావు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.ఈఈ సందర్భంగా రైతులకు నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల సంరక్షణ, పశుగ్రాసం పెంపకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఏఈఓ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, చిన్నమల్లారెడ్డి క్లస్టర్

పెట్రోల్ బంక్ నిర్మాణంపై రైతుల ఆందోళన





పంట కాలువలు మూసుకుపోతున్నాయని ఆవేదన..

నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్

నస్రుల్లాబాద్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో నూతన పెట్రోల్ బంక్ నిర్మాణంతో పంట పొలాలకు సాగునీరు అందించే కాలువలు మూసుకుపోతున్నాయని దుర్కి గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలువలు మూసివేస్తే పంటలకు నీరు అందక తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కాలువలకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. నస్రుల్లాబాద్ మండల పరిధిలోని దుర్కి గ్రామంలో నూతన పెట్రోల్ బంక్ నిర్మాణానికి సంబంధించి శనివారం రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఆర్ఐ శివరాత్రి వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏఈ పాల్గొన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో రైతులకు, పెట్రోల్ బంక్ యాజమాన్యానికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న నస్రుల్లాబాద్ ఏఎస్ఐ, బీర్కూర్ ఎస్సై రాములు అక్కడికి చేరుకొని పరిస్థితిని సద్దుమణిగించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పంట పొలాలకు సాగునీరు అందించే కాలువలు మూసుకుపోతే వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్కి గ్రామ సర్పంచ్ నారా గౌడ్ మాట్లాడుతూ రైతుల పొలాలకు సాగునీరు సాఫీగా చేరేలా ప్రత్యామ్నాయ కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. పెట్రోల్ బంక్ నిర్మాణం వల్ల రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని గ్రామ రైతులు డిమాండ్ చేశారు.

కె జి బి వి పాఠశాలలో బాలికల భద్రతపై ప్రత్యేక పరిశీలన



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ) పాఠశాలలో బాలికల భద్రత, సంక్షేమం, వసతి సౌకర్యాలపై సేఫ్టీ ఢ సెక్యూరిటీ టీమ్ ప్రత్యేక పరిశీలన నిర్వహించనట్లు బాలికల ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి తెలిపారు ,ఈ సందర్భంగా హాస్టల్ భవన భద్రత, ప్రహరీ గోడల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, రాత్రి వేళల్లో భద్రతా ఏర్పాట్లు, అగ్నిప్రమాద నివారణ చర్యలు, తాగునీటి సౌకర్యం, వంటగది పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను పరిశీలించామన్నారు అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, వసతి సౌకర్యాలు, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.బాలికల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఢ సెక్యూరిటీ టీమ్ సభ్యురాలు సరస్వతి, సీఆర్పీ సత్యనారాయణ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసంతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి ,లింగంపేట్ నవంబర్ 7 లింగంపేట మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగామురళీకృష్ణ, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా దేవేందర్, కోశాధికారిగా రవి, కార్యవర్గ సభ్యుడిగా రాహుల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులుమాట్లాడుతూ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.



ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో బోరుబావుల మంజూరుకు క్షేత్రస్థాయి సర్వే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం, కన్నాపూర్ తండా గ్రామ పరిధిలోని ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో బోరుబావుల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు సుమారు ఆరు నెలల నిరీక్షణ అనంతరం సర్వే నిమిత్తం అటవీశాఖ అధికారులు రావడం గ్రామ రైతుల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా సర్వే అనంతరం అర్హులైన రైతులకు బోరు బావులు తవ్వుకోవడానికి అనుమతి పత్రాల తో బోరుబావులకు సంబంధించిన రైతుల జాబితా ఆధారంగా సంబంధిత అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి,సర్వే నిర్వహించారు.ఈ సర్వే ద్వారా అర్హులైన రైతులకు బోరుబావుల సదుపాయం అందుబాటులోకి రావడానికి మరో ముందడుగు పడింది. రైతుల వ్యవసాయ అభివృద్ధికి, సాగునీటి సౌకర్యానికి ఈ మంజూరు పత్రాలు హక్కు పత్రం ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది.

హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

సదాశివనగర్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సదాశివనగర్ మండలం భూంపల్లి జి పి గెస్ట్ హౌస్ లో కామారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీని తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్ అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగిందని పవన్ కుమార్ అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షులుగా బి.దినేష్ రెడ్డి. జనరల్ సెక్రెటరీ ఏనుగు సతీష్. కోశాధికారిగా బి.లింగం ఉపాధ్యక్షులు నరేష్ రెడ్డి. మోహన్ రెడ్డి. రాజవర్ధన్. రాజేందర్. స్వామి గౌడ్. జాయింట్ సెక్రెటరీలు సంజీవులు. రాజు.జి.మహేష్. దయాకర్. కార్యవర్గ సభ్యులు నిఖిల్. మహేష్. శిరీష. ప్రశాంత్. మౌనిక. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అన్నారు. నూతనంగా ఎన్నికైన కామారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్. నూతన కమిటీ హ్యాండ్ బాల్ క్రీడకు కృషి చేయాలన్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ హ్యాండ్ బాల్ గేమ్ ను కామారెడ్డి జిల్లా లో బలోపేతం చేస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ఉన్నంత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేస్తామని ఈ సభాముఖంగా అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ పరిశీలకులు విజయ్ బాబు. కామారెడ్డి జిల్లా డి వై స్ ఓ రంగ వెంకటేశ్వర్ గౌడ్. నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ జీవి భూమారెడ్డి. కామారెడ్డి జిల్లా కోకో అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి. జనరల్ సెక్రెటరీ హతికుల్లా సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నాటుబాంబుల పేలుడు విషాదం.. చికిత్స పొందుతూ రమేష్ మృతి!

అడవి పందుల వేట కోసం బాంబులు సిద్ధం చేస్తుండగా ప్రమాదం.. నవంబర్ 1న ఘటన

బాన్సువాడ, నవంబర్ 7 (ప్రజాజ్యోతి): అడవి పందుల వేట కోసం నాటుబాంబులు సిద్ధం చేస్తుండగా జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడిన కడమంచి రమేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. నవంబర్ 1న బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్కోల్ గ్రామపంచాయతీ పరిధి రాజారాం దుబ్బ గ్రామంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అడవి పందుల వేటకు వెళ్లేందుకు నాటుబాంబులు సిద్ధం చేస్తుండగా ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో కడమంచి రమేష్‌తో పాటు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన రమేష్‌ను మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నవంబర్ 7, శనివారం మృతి చెందాడు. జనావాసాల మధ్య నాటుబాంబులు తయారు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నాటుబాంబుల తయారీ, నిల్వ చట్టరీత్యా నేరం

నాటుబాంబులు, పేలుడు పదార్థాలను తయారు చేయడం, నిల్వ చేయడం, వినియోగించడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, ఎక్కడైనా పేలుడు పదార్థాల తయారీ లేదా నిల్వ జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కిష్టాపూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఆరుగురు అరెస్ట్.. మూడు బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు, రూ.7,350 నగదు స్వాధీనం

బీర్కూర్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి): కిష్టాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై బీర్కూర్ పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు, రూ.7,350 నగదును స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. కిష్టాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు శనివారం మధ్యాహ్నం సమయంలో నమ్మదగిన సమాచారం అందింది. దీంతో బీర్కూర్ ఎస్సై రాములు, స్పెషల్ టీం సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని వారి వద్ద ఉన్న నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ.. దీపావళి పండుగ నేపథ్యంలో ఎవరైనా పేకాట ఆడినా, ఆడించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.



జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాల వెలుగులు నిండాలి

చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే పండుగ దీపావళి

ప్రజలంతా సురక్షితంగా, ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలి

నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి జిల్లా ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కుటుంబాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లోని కష్టాలు, సమస్యలు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల మాదిరిగా నిరంతరం ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని ఆయన అభిలషించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజాపాలన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

దీపావళి వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు దగ్గరుండి పర్యవేక్షించాలని, ప్రమాదకరమైన బాణసంచాకు దూరంగా ఉండాలని, పర్యావరణానికి హాని కలగకుండా శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యాన్ని తగ్గించేలా బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు. జిల్లా ప్రజలందరూ



కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండి సంతోషం, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

పండుగ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



జనసమ్మర్థ ప్రాంతాల్లో పోలీసుల నిరంతర పర్యవేక్షణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7(ప్రజాజ్యోతి) : దీపావళి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. శనివారం నగరంలోని ప్రధాన రద్దీ ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గాంధీ చౌక్, దేవీ రోడ్డు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఎక్కువ జనరద్ధి గల ప్రాంతాలలో ట్రాఫిక్ స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఫుట్‌పాత్‌ల పక్కన వ్యాపారాలు నిర్వహిస్తున్న షాపుల యజమానులతో మాట్లాడి వారి వ్యాపారాలకు సంబంధించిన వివరాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాదచారులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారులు తగిన సహకారం అందించాలని సూచించారు. ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లపై అనవసరంగా వస్తువులు ఏర్పాటు చేయకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రశాంతంగా పండుగ కొనుగోళ్లు చేసుకునేలా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజల భద్రత, సౌకర్యం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, పండుగ వేళ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని సీపీ తెలిపారు. పండుగ సందర్భంగా జనసమ్మర్థం అధికంగా ఉండే మార్కెట్లు, ప్రధాన రహదారులు, షాపింగ్ ప్రాంతాలు, వ్యాపార సముదాయాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, షీ టీమ్స్ బృందాలను రంగంలోకి దించి నిరంతరం పర్యవేక్షణ చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల భద్రత, మహిళల రక్షణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. సీపీ వెంట నిజామాబాద్ టౌన్ వన్ ఎస్ హెచ్ఓ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు ఉద్యమాలను బలోపేతం చేయాలి



మాస్ లైన్ ప్రజాపంథా నాయకుడు జి. కిషన్ పిలుపు

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, నవంబర్ 7:అమరవీరుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, వారు ఆశించిన దోపిడీ, అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) ఏర్గట్ల--మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి. కిషన్ పిలుపునిచ్చారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 6న మోర్తాడ్ మండల కేంద్రంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం జి. కిషన్ మాట్లాడుతూ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డి.వి. కృష్ణన్న, అత్యవసర పరిస్థితుల కాలంలో ప్రాణాలు కోల్పోయిన కామ్రేడ్ కుమార్ నారాయణ, కామ్రేడ్ కర్నాటి యాదగిరన్నలు వ్యక్తిగత సౌకర్యాలను, ప్రభుత్వ ఉద్యోగాలను వదులుకొని ప్రజా ఉద్యమాల కోసం జీవితాలను అంకితం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలు, రాజకీయ నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థులు, మహిళలను ఐక్యం చేస్తూ ప్రజా ఉద్యమాలను విస్తరించాలని, అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దహల్ సింగ్, సాయన్న, అంజలి, గ్రామపంచాయతీ కార్మికులు దుర్గయ్య, సువర్ణ, బాజన్న, నర్సయ్య, చిన్నక్క, గంగాధర్, రాజేశ్వర్, మజీద్, గంగు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7(ప్రజాజ్యోతి) : దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అడిషనల్ కలెక్టర్లు భుజంగరావు, రాజాగౌడ్ లకు, డీఆర్వో గీతని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివకుమార్ గౌడ్, జాఫర్ హుస్సేన్, అర్బన్ సెక్రెటరీ మారుతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సునీల్ కుమార్ లు పాల్గొన్నారు.

త్వరలో నిజామాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన

ఎంపీ అర్వింద్ ధర్మపురి విజ్ఞప్తికి సానుకూల స్పందన



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7(ప్రజాజ్యోతి) : దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న వివిధ యాత్రలు, కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్‌లో కూడా పర్యటించి, యాత్ర నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్‌ను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయి నాయకత్వం నిజామాబాద్‌లో పర్యటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొనడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఎంపీ అర్వింద్ విజ్ఞప్తిపై జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, పర్యటన తేదీలు, కార్యక్రమాలు ఖరారైన వెంటనే నిజామాబాద్‌లో కూడా యాత్ర నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తానని ఎంపీకి తెలిపారు. జాతీయ అధ్యక్షులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ అర్వింద్ ధర్మపురి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటన ఖరారైన అనంతరం నిజామాబాద్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. దీపావళి పండుగ అనంతరం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను ప్రత్యక్షంగా కలిసి, నిజామాబాద్ పర్యటనకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఎంపీ అర్వింద్ వెల్లడించారు.జాతీయ అధ్యక్షుల పర్యటన ద్వారా నిజామాబాద్ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, కార్యకర్తలకు జాతీయ నాయకత్వంతో నేరుగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

పేకాట ఆడినా ఆడించినా కఠిన చర్యలు తప్పవు

దీపావళి పండుగ నేపథ్యంలో స్పెషల్ టీంలు పటిష్టమైన నిఘా ఏర్పాటు

పోలీసు కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7(ప్రజాజ్యోతి) : దీపావళి పండుగ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో పేకాటను పూర్తిగా నిషేధించినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. పండుగ సమయంలో ఎవరైనా పేకాట ఆడినా, పేకాట స్థావరాలు నిర్వహించినా, ఇతరులను పేకాట ఆడేందుకు ప్రోత్సహించినా లేదా పేకాట నిర్వహణకు సహకరించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పేకాటపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పేకాట ఆడుతున్నా, ఆడిస్తున్నా లేదా పేకాట నిర్వహణకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిసినా వెంటనే నిజామాబాదు పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700కు సమాచారం అందించాలని సీపీ కోరారు. పండుగ నేపథ్యంలో స్పెషల్ టీం లు, పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు సహకరించాలని పండుగను ప్రశాంతంగాఆనందంగా జరుపుకోవాలన్నారు.

సబ్ జూనియర్ బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం కొనసాగింపు



ముప్కాల్, ప్రజాజ్యోతి నవంబర్ 7 ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో అండర్-16 సబ్ జూనియర్ బాలుర జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక అనంతరం శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈ శిక్షణ శిబిరాన్ని బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎన్. సంతోష్ కుమార్ పరిశీలించారు.జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు ఎంపికల్లో ఉత్సాహంగా పాల్గొనగా, వారి ప్రతిభను పరిశీలించిన ఎంపిక కమిటీ 25 మందితో కూడిన ప్రాబబుల్స్ జట్టును ఎంపిక చేసింది. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 11వ తేదీ వరకు శిక్షణ శిబిరం కొనసాగనుంది. శిక్షణ అనంతరం క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా తుది జట్టును ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తుది జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న 36వ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. క్రీడాకారుల రవాణా ఖర్చుల నిమిత్తం బీజేవైఎం నాయకులు ఎన్. సంతోష్ కుమార్ తనవంతు సహాయంగా రూ.3,000 ఆర్థికసాయం అందించారు.

బ్యాటరీలను మరియు ఇన్వర్టర్ లను దొంగతనం చేస్తున్న ఇద్దరు దొంగలు పట్టుకున్న ఎస్సై యాసిర్ అర్పత్



బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 7 :బాల్కొండ శివారులో బైపాస్ రోడ్డు దగ్గర నేషనల్ హైవే వాళ్లకు సంబంధించిన 3 బ్యాటరీలను మరియు మూడు ఇన్వర్టర్ లను దొంగతనం చేసిన ఇద్దరు అంతర్రాష్ట్ర సభ్యులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచగా కోర్టు వారు ఆ ఇద్దరినీ జైలుకు పంపడం జరిగినది.ఇందులో మొదటి వ్యక్తి పేరు షంషేర్ సింగ్ తండ్రి పేరు నిషాన్ సింగ్ వృత్తి లారీ డ్రైవర్ రెండవ అతని పేరు సహజ్ ప్రీత్ సింగ్ కలదు వీరు ఉత్తర ప్రదేశ్ లోని పిలిభిత్ జిల్లాకు సంబంధించిన వారు సంసేర్ సింగ్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ దారికుంట వెళ్లి బ్యాటరీలను దొంగతనం చేయడం జరిగినది గంజాల్ టోల్ ప్లాజా మేనేజర్ సంతోష్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వీరిద్దరిని పట్టుకొని విచారించగా విచారణలో దొంగతనం చేశామని ఒప్పుకోవడం జరిగినది.వీరి దగ్గర మూడు బ్యాటరీలు మూడు ఇన్వర్టర్లు మరియు ఒక ఐరన్ రాడ్ మరియు వీరు ఉపయోగించిన లారీని కూడా సీజ్ చేయడం జరిగినది లారీ నెంబర్ చీూ 01-ూఖీ 8882 కలదు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇంటింటా నీటి సంరక్షణపై అవగాహన





ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 7 ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ సుజాత శేఖర్, పాలకవర్గ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ఉన్న నల్లాలను పరిశీలించి, ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేసుకోవాలని సూచించారు. బొట్టు బొట్టు ఒడిసి పట్టుకుందాం అనే నినాదంతో ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని, నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు బాధ్యతగా కృషి చేయాలని సర్పంచ్ సుజాత శేఖర్ తెలిపారు.గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి నీటి సంరక్షణపై అవగాహన కల్పించడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు.
. మోబిన్ ఖాన్.
ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాల వెలుగులు నిండాలి
చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే పండుగ దీపావళి
ప్రజలంతా సురక్షితంగా, ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలి

రెంజల్, నవంబర్ 07(ప్రజా జ్యోతి): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రెంజల్ కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ మండల ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కుటుంబాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లోని కష్టాలు, సమస్యలు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల మాదిరిగా నిరంతరం ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని ఆయన అభిలషించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజాపాలన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.
దీపావళి వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని అయన సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు దగ్గరుండి పర్యవేక్షించాలని, ప్రమాదకరమైన బాణసంచాకు దూరంగా ఉండాలని, పర్యావరణానికి హాని కలగకుండా శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యాన్ని తగ్గించేలా బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు.దమండల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండి సంతోషం, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని అయన ఆకాంక్షించారు.



చిన్న మల్లారెడ్డి గ్రామంలో దీపావళి వేడుకలు

సీఆర్‌పీ చిరంజీవి ఇంట్లో ఘనంగా దీపావళి వేడుకలు
మంగళహారతులు.. దీపాల వెలుగులు..
టపాసుల సందడితో పండుగ శోభ

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో దీపావళి పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సీఆర్‌పీ చిరంజీవి ఇంట్లో దీపావళి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఇంటిని అందంగా అలంకరించి దీపాలు వెలిగించడంతో పాటు మంగళహారతులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంటి ఆవరణలో దీపాల కాంతులు విరజిమ్మగా, కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం చిన్నారులు, యువత, కుటుంబ సభ్యులు వివిధ రకాల టపాసులు కాలుస్తూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. రంగురంగుల బాణసంచా వెలుగులు, టపాసుల మోతలు, మంగళహారతుల ఆధ్యాత్మిక వాతావరణంతో చిరంజీవి ఇంట్లో పండుగ సందడి నెలకొంది. చీకటిపై వెలుగు.. చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి! దీపావళి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయాన్ని, చీకటిపై వెలుగు ప్రసరించిన సందేశాన్ని ఈ పండుగ చాటిచెబుతుంది. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రజలు దీపావళిని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో మంగళహారతులు, పూజలు, దీపాల అలంకరణ, టపాసుల సందడితో చిన్నమల్లారెడ్డి గ్రామంలో దీపావళి పండుగ వాతావరణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





హైదరాబాద్‌లో స్నేహం పేరుతో మోసం

కిలోల కొద్దీ బంగారం, వెండి చోరీ
స్నేహితురాలిని నమ్మించి ఆమె పిన్ని ఇంట్లో భారీ చోరీ
నిందితుడు కాలేజీ వార్డెన్ చంద్రశేఖర్‌గా గుర్తింపు
సుమారు అరకిలో బంగారం, మూడు కిలోల వెండి అపహరణ
నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు...

హైదరాబాద్ : బంగారం, నగదు స్వాధీనంస్నేహం పేరుతో నమ్మించి భారీ చోరీకి పాల్పడిన ఘటన నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. తన స్నేహితురాలి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఓ యువకుడు, ఆమె పిన్ని ఇంట్లో ఏకంగా అర కిలోకు పైగా బంగారం, మూడు కిలోల వెండి ఆభరణాలను అపహరించాడు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతని నుంచి భారీగా బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఒక కళాశాలలో వార్డెన్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌కు, అదే కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థినితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆమె పిన్ని కుమారి మానే పద్మావతి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారం ఉన్నట్లు నిందితుడు గుర్తించాడు. తనకు అప్పులు ఉన్నాయని, బంగారం తాకట్టు పెట్టి తీర్చేసి తిరిగి ఇచ్చేస్తానని ఆ విద్యార్థినిని నమ్మించి, ఆమె వద్ద నుంచి ఇంటి తాళాలు సంపాదించాడు. గత అక్టోబరు 20న పద్మావతి తన ఇంటికి తాళం వేసి మార్కెట్‌కు వెళ్లిన సమయంలో చంద్రశేఖర్ ఈ చోరీకి తెగబడ్డాడు. ఇంట్లోని 556 గ్రాముల బంగారం, 2.9 కిలోల వెండి వస్తువులను దోచుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. బాధితురాలి సోదరి కుమార్తె ద్వారా చంద్రశేఖర్‌పై అనుమానం వ్యక్తమైంది. దీంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు, నిందితుడిని తిరుమలగిరిలో అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అపహరించిన బంగారంలో కొంత భాగాన్ని గుంటూరు, చార్మినార్ ప్రాంతాల్లో విక్రయించి రూ.25 లక్షలు పొందినట్లు వెల్లడించాడు. నిందితుడి నుంచి 429 గ్రాముల బంగారం, రూ.25 లక్షల నగదు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి ఈ కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట : సిద్దిపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు, మార్కెట్ యార్డుల దుస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.రాష్ట్రంలో కరువు పరిస్థితుల వల్ల ఒకవైపు దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు కన్నీళ్లు పెడుతుంటే.. మరొకవైపు పండిన కాస్త పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో, ముఖ్యంగా దొడ్డు వడ్లు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, సిద్దిపేట, మెదక్ తదితర జిల్లాల్లో కురుస్తున్న అకాల వర్షాల వల్ల కళ్లాలలో, ఐకేపీ సెంటర్లలో, పీఏసీఎస్ సెంటర్లలో, మార్కెట్ యార్డులలో పోసిన వడ్లు తడిసిపోయి, వరదకు కొట్టుకుపోతున్నాయి.రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ కొనుగోలు కేంద్రానికి కూడా ప్యాడీ క్లీనర్లు గానీ, టార్పాలిన్ కవర్లు గానీ, మాయిశ్చర్ మీటర్లు గానీ చేరలేదు. వడ్లు కొన్న తర్వాత తరలించడానికి అవసరమైన లారీల ట్రాన్స్‌పోర్ట్ టెండర్లు ఇంతవరకు ఫైనల్ చేయలేదు; ఏ గ్రామం వడ్లు ఏ మిల్లుకు వెళ్లాలనే 'మిల్ అలాట్‌మెంట్' కూడా ఇప్పటికీ జరగలేదు.కరువు పరిస్థితుల్లో సన్న వడ్లను ప్రైవేట్ వ్యాపారులు కొంటున్నారు, మరి దొడ్డు వడ్లు పండించిన రైతుల పరిస్థితి ఏమిటి? సివిల్ సప్లైస్ మంత్రి, మార్కెటింగ్ శాఖ మంత్రి అసలు ఏం చేస్తున్నారు? రైతులంటే కనీస పట్టింపు లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టుగా రైతుల పరిస్థితి తయారైంది. రైతు రెండు ఎకరాల్లో నాటు వేస్తే కరువు దెబ్బకు ఎకరం ఎండిపోయింది, మిగిలిన ఎకరంలో పండిన పంటను కూడా ప్రభుత్వం సకాలంలో కొనకపోవడంతో అకాల వర్షాలకు తడిసిపోయి రైతులు ఆగమవుతున్నారు.ప్రభుత్వం తక్షణమే యుద్ధప్రాతిపదికన అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. ట్రాన్స్‌పోర్ట్ టెండర్లు, మిల్ అలాట్‌మెంట్ వెంటనే పూర్తి చేయాలి. రెవెన్యూ, సివిల్ సప్లైస్, డీఆర్డీఏ, కో ఆపరేటివ్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి వెళ్లి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.



బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 7: బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా మరియు బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనందం, సంతోషం, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు తీసుకురావాలని, ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని కోరారు.నిజామాబాద్ జిల్లా ప్రజలు, బాల్కొండ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, అందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



జంబి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



డైరెక్టర్ దొండిరమణ వెల్లడి

ఆర్మూర్,(ప్రజా జ్యోతి) నవంబర్ 7: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ప్రతి శనివారం జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.భక్తి,సేవ, సమానత్వానికి ప్రతీకగా ప్రతి శనివారం జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధ లతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఆలయానికి విచ్చేసే భక్తులకు ప్రేమాభి మానాలతో అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోష కరమైన విషయం అన్నదానం అనేది సర్వదానాల్లో కెల్లా గొప్పదానం.ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టడం,వారి ముఖంలో చిరునవ్వు చూడ టం నిజమైన దైవసేవ.ఈ పవిత్రమైన సేవా కార్యక్రమంలో భక్తులు, దాతలు,సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఇట్టి కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ దాత తమ్మి శ్రీనివాస్ ఆలయ కార్యనిర్వాహణా ఆధికారి రఘునాథ్,చైర్మన్ రేగుల సత్య నారాయణ, మిగతా డైరెక్టర్లు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. నలుగురు పట్టివేత



రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెంజల్ శివారులో పెద్దచెరువు కట్టపై పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఈ నెల 7వ తేదీన నమ్మదగిన సమాచారం మేరకు రెంజల్ పోలీసులు పెద్దచెరువు కట్ట వద్ద పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతూ డబ్బులు పందెంగా పెడుతున్న పాషా, పోతురాజు సాయిలు, బోయి నీలం సాయి, కొత్తూరు సాయిలు అనే నలుగురిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14,230 నగదు, రెండు సెల్‌ఫోన్లు, 52 పేకముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై రెంజల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి కమిటీ నూతన డైరెక్టర్ ఎర్ర శ్రీనివాస్

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 7 ప్రజా జ్యోతి రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి-రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ నూతన డైరెక్టర్ గా ఎర్ర శ్రీనివాస్ ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. అని కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింతల శంకర్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అభివృద్ధి సభ్యులు ఎర్ర శ్రీనివాసును ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ అభివృద్ధి సిబ్బంది. అదేవిధంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రభు రామచంద్రం గుప్తా, ఇస్సన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య,రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, లతో పాటు ఇరు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967